ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# "కొండముది శ్రీరామచంద్రమూర్తి 'ధర్మదీపం' నవల - సామాజిక స్పృహ"

**1) సునీత దాసి**

పరిశోధక విద్యార్థి,తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు -522510

ఫోన్ నెం :8247431536

ఈ మెయిల్ : suryajonnakuti21@gmail.com

**2) ఆచార్య ఎన్. వి. కృష్ణా రావు**

తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం -522510 ,గుంటూరు - 522510 ,ఫోన్ నెం :9490218173

ఈ మెయిల్ : vkraonarisetty@yahoo.com

Article Received: 17/02/2026

Article Accepted: 29/03/2026

Published Online: 30/03/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.158

**వ్యాస సంగ్రహం:**

సమాజంలో చాలా మంది సమస్యల వలయంలో చిక్కుకొని క్రిందపడి, అక్కడనే ఉండిపోతున్నారు. పైకి వచ్చే ప్రయత్నంలో తరుచుగా మోసగాళ్ళ చేతుల్లో చిక్కి చిదిగిపోతూనే ఉంటున్నారు. అటువంటి నవల ధర్మదీపం. ఈ నవలలో రోజాఅనే అమ్మాయి జీవితం అంతా అజ్ఞాన అంధకారంలోనే ఉంటుంది. ఆమె పాత్రతో పాటు మరికొన్ని పాత్రలు వారు ప్రవర్తించిన తీరును, వారు చేసిన పనులు ఈ సమాజంలో ఎలా ప్రభావితం చేస్తున్నాయో తెలియజెప్పే ప్రయత్నం చేశాడు.

**కీలక అంశాలు:** వివాహ వ్యవస్థ, వేశ్యా వ్యవస్థ, స్త్రీ జీవితం, ఆర్థిక స్థితిగతులు...

## 1. పరిచయం:

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

తెలుగు సాహిత్యం ఎంతో విస్తృతమైనది. ఎందరో కవుల, రచయితల రచనలతో తరతరాలుగా అభివృద్ధి చెందుతూ, విస్తరిస్తూ వస్తుంది. సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు ద్వారా ఎందరో రచయితలు తమ రచనలను వెలువరించి సమాజాన్ని ప్రభావితం చేస్తూ వచ్చారు. ఒకనాడు కావ్య ప్రక్రియ విలసిల్లితే, మరొక నాడు ప్రబంధం అలరారింది. ఆధునిక కాలంలో కథ, కథానిక, నవలలు ప్రజలను, పాఠకులను ఆకర్షించాయి. ముఖ్యంగా నవలా ప్రక్రియ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో ప్రవేశించి, ఎందరో రచయితల ఆదరాభిమానాలను, పాఠకుల హృదయాలను చూరగొన్నాయి. నేటి కాలంలో నవలా ప్రక్రియలో రచనలు చేసిన వారిలో ఒకరు కొండముది శ్రీరామచంద్ర మూర్తి. వారు రచించిన నవలలు అన్నీ సాంఘిక నవలలు. ఎక్కువ భాగం కుటుంబ నేపథ్యం, మానవ సంబంధాల ప్రాధాన్యతలను వివరిస్తూ దర్శనమిస్తాయి.

**2. 'ధర్మదీపం' నవల - సామాజిక స్పృహ:**

ఈ కోవకు చెందినవారుగా కొండముది శ్రీరామచంద్రమూర్తి గారిని చెప్పవచ్చు. వీరి నవలలలో 'ధర్మదీపము' అనే నవలలో మూర్ఖులకు, అంధులకు దారి చూపే ఈ ధర్మదీపాన్ని రక్షించడం ప్రతి ఉత్తమ పౌరుడిగా బాధ్యతను తీసుకొని ఆ దీపాన్ని ఆరిపోకుండా నిరంతరం వెలుగుతూ ఉండాలి. అదొక అఖండమైన దివ్య జ్యోతిలా వెలుగుతూ ఉండాలని రచయిత ప్రయాస పడుతున్నాడు. అవి:1. వృద్ధ వివాహ వ్యవస్థ- స్త్రీ జీవితం, 2. సమాజ వినాశకారి - వేశ్యా వ్యవస్థ, 3. ఆర్థిక స్థితిగతులు, 4. కృషితో నాస్తి దుర్భిక్షం, 5. దగా పడ్డ ఆడపిల్ల జీవితం.

**2.1. వృద్ధ వివాహ వ్యవస్థ- స్త్రీ జీవితం:**

"ధర్మార్థ కామమోక్షాల నాలుగు పురుషార్థాలలో ఒకటైన కామాన్ని ధర్మ బద్ధం చేయడానికి పెద్దలు, ఋషులు ఎంచుకున్న ఏకైక మార్గం వివాహం. వివాహ ప్రక్రియతో స్త్రీ పురుషుల కర్తవ్యం నిర్వహణా మార్గం సుగమం చేయబడింది. వివాహానంతరం స్త్రీ పురుషులకు అనేక సంప్రదాయక విధులు నిర్వహించే అర్హత కలుగుతుంది." పెళ్ళికి మన సంప్రదాయంలో ఎంతో విలువ ఇవ్వబడింది. అదే సమయంలో వృద్ధ వివాహాలు అనేవి మన సమాజానికి పట్టిన రుగ్మతలుగా చెప్పవచ్చు. సాధారణంగా కుటుంబంలోని వ్యక్తులను బట్టి వారి జీవన విధానం ఆధారపడి ఉంటుంది. కుటుంబంలోని ఆర్థిక పరిస్థితులు బాగున్నప్పుడే ఆ కుటుంబంలో వ్యక్తుల స్థితిగతులు కూడా గణనీయంగా ఉంటాయి. తల్లిదండ్రులను బట్టి పిల్లలు నడుచుకోవడం అనేది మన భారతీయ సంప్రదాయంగా భావిస్తాం. రచయిత ఈ నవలలో రోజ యొక్క జీవన విధానాన్ని కుటుంబంతో ముడిపెట్టి నేటి ఈ సమాజానికి చక్కని సందేశాన్ని తెలియజేయాలనేసదాశయం గల వ్యక్తిగా కనిపిస్తాడు. రోజ తాను ప్రేమించిన వ్యక్తి నమ్మించి

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

మోసం చేస్తే ఆ బాధ నుండి ఓదార్పుగా ఉండాల్సిన కుటుంబం ఆమెను దూషించి, హింసించి ఆమెకు ఇష్టం లేని పెళ్లి చేయడానికి ప్రయత్నించడం మనం చూడవచ్చు.

ఆమె తల్లిదండ్రులు ఆమెను ఐదు వేల రూపాయలకు ఆశ పడి ఒక ముసలి వాడికి ఇచ్చి వివాహం చేయాలని చూస్తారు. అది నచ్చని ఆ అమ్మాయి ఇంట్లో నుంచి పారిపోతుంది.ఒక మనిషిగా ఆమె అభిప్రాయాలకు ఆమె కుటుంబ సభ్యులు విలువ ఇవ్వలేదు. డబ్బుకి ఆశ పది ఆమెను వదిలించుకోవాలనే అనుకున్నారు కాని ఆమెకు నచ్చిన మరో సంబందం తీసుకు వచ్చి పెళ్లి చేయాలని అనుకోలేదు. మనిషికి వ్యక్తిగత స్వేచ్ఛ అనేది చాలా అవసరం. ఒకరి అభిప్రాయాలను మరొకరు అర్థం చేసుకొని, సమస్యలలో ధైర్యం చెప్పుకుంటూ, తోడుగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. కాని అండగా ఉండాల్సిన కుటుంబమే ఆమె పట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించారు.ఆమె ఇంట్లో నుండి పారిపోయినా ఆమెను వెతికి తెచ్చి అతనికే ఇచ్చి పెళ్లి చేయాలనుకున్నాడు ఆమె తండ్రి. అంతే కాని కూతురికి ఇష్టం లేని పెళ్లి చేసి ఆమెను బాధ పెట్టడం ఎందుకని ఆలోచించలేదు. ఇలా మన సమాజంలో పేదరికం వల్ల ఎందరో ఆడ పిల్లలు ముసలి వాళ్ళను పెళ్లి చేసుకొని తమ జీవితాలను దుర్భరం చేసుకున్నారు. కాని రోజ మాత్రం దానిని ప్రతిఘటించింది.

### 2.2. సమాజ వినాశకారి - వేశ్యా వ్యవస్థ:

మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో వేశ్యా వ్యవస్థ ముఖ్యమైనది. మన సమాజంలో ఏనాటి నుండో పాతుకు పోయిన స్త్రీ పురుష అసమానతలు, స్త్రీని భోగ వస్తువుగా భావించడం వల్ల, లింగ వివక్షతల వల్ల మన సమాజంలో వేశ్యా వ్యవస్థ ఏర్పడటానికి కారణం అయింది. ఎందరో రాజులు వేశ్యలను పోషించినట్లుగా మన కవుల రచనలను బట్టి తెలుస్తుంది. అది ఆనాటి కాలంలో కొందరికి గౌరవంగా భావించబడినా స్త్రీ కి మాత్రం అన్యాయం జరిగింది. ఆధునిక కాలంలో కందుకూరి, రఘుపతి వెంకట రత్నం నాయుడు, రాజా రామ్మోహన్ రాయ్ లాంటి కొందరు సంఘసంస్కర్తలు వేశ్యా వ్యవస్థ నిర్మూలనకు ప్రయత్నించారు. ప్రస్తుత నవలలో కూడా వేశ్యా వ్యవస్థను చూపించారు రచయిత.

కథా నాయిక రోజ ఇంట్లో నుండి పారిపోయి వచ్చిన తరువాత విజయవాడలో ఉన్న తన బాబాయి వరస అయ్యే వాళ్ళ దగ్గర కొంత కాలం ఆశ్రయం పొందుతుంది. కాని అక్కడ తన బాబాయి అయిన సహదేవుడు, అతని మిత్రుడు సుగ్రీవుడు ఇద్దరు ఆమెకు మాయ మాటలు చెప్పి వేశ్య వృత్తిలోకి దింపుతారు. ఆమె ఎన్నో సార్లు తప్పించుకోవాలని ప్రయత్నించినా హింసించే వాళ్ళు. రోజని అందంగా అలంకరించి ఒంటరిగా ఉన్న ధనవంతుల దగ్గరికి పంపేవాళ్ళు. ఈమె అందానికి వాళ్ళు మాయలో పడే వాళ్ళు. రోజ వాళ్ళను హోటల్ గదిలోకి తీసుకువెళ్ళిన తరువాత వారిని నగ్నంగా ఫోటోలు తీసి వాళ్ళను

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

బ్లాక్ మెయిల్ చేయడం వీళ్ళ పని. "నా చేత ఈ పాపాన్ని చేయిస్తూ కూడా ఎందుకు నన్నింత నిర్దయగా చూస్తారు? రావ్వంతైనా జాలి చూపించలేరా? కొంచం సానుభూతి, ఆర్ద్రంగా పలకరింపు ఇవి చాలు నాకు. కాని అవి కూడా దొరకవు మీదగ్గర, మీరుత్త కసాయివాళ్లు. మీ గుండెలు రాతి బండలు" అని ఆమె ఎంతగానో విలపించింది. కాని కర్కశ హృదయులైన వాళ్ళు ఆమెను మరింతగా బాధించి, తమ పని సాగించుకునేవాళ్ళు.

రోజీ ఎలాగో వీళ్ళ బారి నుండి తప్పించుకొని ఢిల్లీ వెళ్లి మేజర్ మన్మధను పెళ్లి చేసుకుంది. అక్కడ కూడా ఈమె వేశ్యా వృత్తిలో చిక్కుకుంది. ఢిల్లీలో మొదట ఆమెకు సహాయ పడిన ఆమె స్నేహితురాలు తటిల్లత ఆమెను నమ్మించి మోసం చేసింది. ఆమెను లాడ్జిలలో తిప్పుతూ కొందరు గొప్ప వాళ్లకు సుఖాలను అందించే వ్యక్తిగా మార్చింది. ఈ ప్రయత్నంలో ఆమె అనుకోకుండానే చిక్కుకున్నది. నాగరికత ప్రభావం, మందు, గంజాయి, పబ్ కల్చర్ ఆమెను ఆకర్షించాయి. ఆ మత్తులో ఆమెను కొందరు తమ సారిఇరక సుఖం కోసం ఉపయోగించడం మొదలు పెట్టారు. అలా ఆమె వారి వలలో పడింది. ఆమెను ఆకర్షించిన నాగరికతా వ్యామోహమే ఆమె పతనానికి కారణం అయింది.

### 2.3. ఆర్థిక స్థితిగతులు:

పేదరికం అనేది ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది మన దేశాన్ని పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. మన సమాజంలో ఒక వర్గం ప్రజలు తమ కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, ధరించడానికి బట్టలు కూడా పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. మనుషులను ఎక్కువ శాతం ఆర్థిక పరిస్థితులే ప్రభావం చూపుతాయి. ఈ నవలలో కూడా రోజీ అనే అమ్మాయి బీదరికం వల్ల మోసగాళ్ల చేతిలో చిక్కుకు పోయింది. వారు ఆడమన్నట్లు ఆడింది. పాడమన్నట్లు పాడింది. చివరికి రైలు ప్రయాణానికి అవసరమైన టికెట్ తీసుకోవడానికి కూడా డబ్బులు లేని పరిస్థితులలో ఆమె కనిపిస్తుంది.

ఈ సమాజంలో పేదరికంలో పుట్టిన ప్రతి మనిషి అనుభవించే పరిస్థితి ఇది. అయితే వారి అదృష్టం కొద్ది, వారి కష్టం కొద్ది, కాలం కలిసి వచ్చి కొందరు అదృష్టవంతులుగా మారిపోతారు. ఎన్నో బాధలను అనుభవించింది రోజీ. తన పేదరికం కారణంగా ఒక గొప్ప ధనవంతుడిని ప్రేమించి పెళ్లి చేసుకొని, తన జీవితాన్ని సుగమం చేసుకోవాలని ఆశ పడింది. కాని అతడి మోసపురితమైన ప్రవర్తన నుండి తనను తాను చిక్కుకొని మానం పోగొట్టుకోకుండా జాగ్రత్త పడింది. ఆమెకు జరిగిన ఈ అన్యాయం విషయంలో ఓదార్పుగా ఉండాల్సిన కుటుంబం ఆమెను వదిలించుకోవడానికి ఒక ముసలి వాడికి ఇచ్చి పెళ్లి చేయాలనుకోవడం

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

కూడా పేదరికమే కారణం. ఎక్కువ కట్నాలిచ్చి పెళ్లి చేయలేక ఎదురు కట్నం తీసుకోని ఆమెకు పెళ్లి చేయాలనుకున్నారు. ఈమె పేదరికాన్ని ఆసరాగా చేసుకొని ఆమె బాబాయిలు ఆమెను వ్యభిచార కూపంలోకి దించారు. ఢిల్లీలో ఆమె మన్మథను పెళ్లి చేసుకున్నాక పేదరాలుగా ఉన్నప్పుడు ఆమె పొందలేని సుఖాలు, సంతోషాలు ఆ పట్నంలో ఆమెకు లభించాయి. వాటి వ్యామోహంలో పడితన జీవితాన్ని నాశనం చేసుకుంది.

**2.4. కృషితో నాస్తి దుర్భిక్షం:**

'కృషితో నాస్తి దుర్భిక్షం' అంటే 'కష్టపడి పనిచేస్తే కరువు ఉండదు' అని దీని అర్థం. అంటే శ్రమించేవారికి దారిద్ర్యం లేదా కొరత ఉండదని, వారు శ్రమ ద్వారా ఫలితాలను పొందుతారని, ఆ ఫలితాల ద్వారా దరిద్రాన్ని తొలగించుకోవచ్చని సూచిస్తుంది. ఇది కృషి మరియు నిరంతర ప్రయత్నాల వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసే ఒక ప్రసిద్ధ సూక్తి. సమాజంలో ఎన్నో జీవరాసులు ఉన్నప్పటికీ కష్టాలు మాత్రం మనుషులకే వస్తాయని మనం అనుకుంటాం. కారణం మనిషి తాను ఉన్న స్థితి నుంచి ఉన్నతమైన స్థితిని కోరుకుంటాడు. మిగిలిన జీవరాసులు దీనికి భిన్నంగా ఉంటాయి. ఈ నవలలో అధికమైన కష్టాలు అనుభవించిన వ్యక్తులుగా మన్మధ, రోజీ పాత్రలను చిత్రీకరించాడు రచయిత.

ఎంతో గారాబంగా, అపురూపంగాపెంచిన తల్లిదండ్రులు చిన్నప్పుడే తన కళ్ళముందే చనిపోగా పెంచి పెద్ద చేసిన బంధువులు కూడా కాలం చేస్తే ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందో చెప్ప శక్యం కాదు. ఈ నవలలో మన్మధ పరిస్థితి కూడా అదే. చిన్నప్పటి నుంచి కష్టాలు పడుతూ పెరిగి, బాగా చదువుకొని ఆర్మీలో ఉద్యోగం సంపాదించి, జీవితాన్ని ఆనందమయం చేసుకున్నాడు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు మహాపురుషులు అవుతారన్నట్లుగా మన్మధ ఆర్మీలో ఉద్యోగం సంపాదించి, ఢిల్లీలో మంచి జీవితాన్ని ప్రారంభించాడు. ఇలాగే నేటి సమాజంలో ఎందరో వ్యక్తుల జీవితాలలో ఎన్నో అడ్డంకులు, సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. ఆలోచనతో తమ జీవితాలను సరిదిద్దుకొని ఎవరి జీవితాలను వాళ్ళు సుఖవంతం చేసుకోవచ్చునేదానికి మన్మధ జీవితమే ఉదాహరణగా చెప్పవచ్చు.

**2.5. దగా పడ్డ ఆడపిల్ల జీవితం:**

తరతరాలుగా యుగయుగాలుగా ఆడవాళ్ళ జీవితాలకు భద్రత లేకుండాపోతుంది. ఈ ధర్మ దీపం అనే నవలలోస్త్రీ ఎదుర్కొనే సమస్యలను చిత్రించారు రచయిత. ఒక స్త్రీ జీవితం అనేది పుట్టుక నుంచి చావు వరకు ఎన్నో కష్టాలను పడుతుంది. ఎన్నో అవమానాలు భరించవలసి వస్తుంది.ఈ విషయాలను రచయిత విశ్లేషణాత్మకంగా ఈ నవలలో వివరించడం జరిగింది. ఈ నవలలో రోజీ అనే

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

అమ్మాయికి తల్లిదండ్రులు పేదవాళ్లు కావడం వల్ల ఆమె భవిష్యత్తు బాగుండాలని ఆమె బాబాయి దగ్గర పెరుగుతుంది. ఒకపక్క తల్లిదండ్రుల ప్రేమ ఆదరణకు దూరమైపోయింది. పెంచిన బాబాయిలు సుగ్రీవుడు, సహదేవుడు ఆమెను తమ అవసరాల కోసం, డబ్బు సంపాదించడం, కోసం ధనవంతులను బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా డబ్బు సంపాదించడానికి ఈమెను ఒక పావుగా పెంచుతారు. పెంచుతూ దొంగతనాలు చేయడం,మోహం ప్రదర్శించడం వలలో వేసుకోవడం వంటి ఎన్నో విషయాలు నేర్పుతారు. చివరికి వ్యభిచారం కూడా అలవాటు చేస్తారు.ఇలా రోజీ జీవితాన్ని నాశనం చేస్తారు. రోజీ వాళ్ళుపెడుతున్న బాధను తట్టుకోలేక తన జీవితాన్ని తాను చూసుకోవాలని, మంచి జీవితాన్ని ఎంచుకోవాలనే సదుద్దేశంతో ఒక మన్మథను ప్రేమిస్తుంది.అతడిని వెతుక్కుంటు ఢిల్లీలోని అతని అడ్రస్సుకు వెళుతుంది. ఇప్పటివరకు ఆమె ఎదుర్కొన్న కష్టాలు ఒక ఎత్తు అని చెప్పవచ్చు.

తన జీవితం ఎంతో బాగుంటుందని ఆశతో సుగ్రీవుడు, సహదేవుడు పెడుతున్న బాధను తట్టుకోలేక ఢిల్లీలోనున్న మన్మథ దగ్గరకు వెళ్లాలని నిర్ణయించుకుంటుంది. ఆ ప్రకారంగానే ఢిల్లీకి చేరుకుంటుంది. సంతోషంగా మన్మథను వివాహం చేసుకొని సంతోషంగా సంసారం చేసుకుంటుంది. కొంతకాలం గడిచిన తర్వాత రోజీని పెంచిన సుగ్రీవుడు, సహదేవుడు ఆమె గురించి తెలుసుకొని ఢిల్లీకి వస్తారు. గుట్టుగా కాపురం చేసుకుంటున్న రోజు జీవితంలో నిప్పులు పోస్తారు. గతంలో గడిపిన ఆమె జీవితాన్ని ఆమె భర్త మన్మధకు చెప్తామని రోజీని భయభ్రాంతులకు గురి చేస్తారు. అలా భయపడిన రోజీ మన్మధకు చెప్పకుండా ఉండేందుకు వాళ్లకు25 వేల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పుకుంటుంది. ఆ విధంగా ఇచ్చే సమయానికి ఆ విషయం మన్మధకు తెలుస్తుంది.ఆ విషయం భరించలేక మన్మథ ఆమె పైన తన కోపాన్ని ప్రదర్శిస్తాడు. ఆమె చెప్పే విషయం వినిపించుకోకుండా ఆమెను తీవ్రంగా హింసిస్తాడు. "మన్మథా... మన్మథా... మన్మథా అంటున్నది ఆమె. ఆ మన్మథ ఆమె గొంతు చుట్టూ తన రెండు చేతులనూ బిగిస్తున్నాడు ఆమె గొంతు బిగుసుకుపో తున్నది. ఆమెకు ఊపిరాడడంలేదు. ఆమె కళ్ళ ముందు చీకటి, కటిక చీకటి. మన్మథా... మ...న్మా.. థా...మ .. న్మ.. థా.. థా....

ఆమె నిర్జీవంగా మన్మథ కాళ్ళవిరకు వాలిపోయింది. చైతన్య రహితంగా వున్న ఆ శరీరాన్ని అవతలకు నెట్టి ఆ హంతకుడు, గది లోపలినుండి బయటకు వచ్చి, గది తలుపులు తాళం వేసి, తాళంచెవి జేబులో వేసుకుని, పోర్టికోలోకివచ్చి, కారు స్టార్ట్ చేశాడు." అలా ఆమె జీవితాన్ని నాశనం చేశాడు. ప్రేమించి వచ్చిన అమ్మాయి కష్టమేమిటో తెలుసుకోకుండా, నిజానిజాలు గ్రహించకుండా, ఆమె తల్లి కాబోతున్నానని చెప్తున్నా వినిపించుకోకుండా ఆమెను చంపేస్తాడు. ఇలా స్త్రీగా పుట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది రోజీ.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

తన జీవితం తాను కోరుకున్న విధంగా లేదు. ప్రతిసారీ ఒకళ్ళ చేతిలో బలి అవుతూనే ఉంది.స్త్రీని అబలను చేసి, పురుషుడు చేసే దారుణమైన ఆకృత్యాలకు ఎందరో బలవుతున్నారని రచయిత తన ఆవేదన తెలియజేశారు.

**3. ముగింపు:**

ఒక సమాజంలోని ప్రజల జీవన విధానం వారు నివసించే భౌగోళిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితులు సమాజంలోని వ్యక్తులపై అధిక ప్రభావం చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. మానవ జీవనంలోని ప్రధాన అంశాలైన వేష భాషలు, ఆచార అలవాట్లు, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆశయాలు మొదలగునవి వారు నివసించే భౌగోళిక విషయాలు ఆధారపడి ఉంటాయి. కావున సమాజం మానవ జీవనానికి ఒక రంగస్థలం వంటిది. కావున సమాజానికి పరివర్తన వలన సమాజంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అర్థం చేసుకొని ఆ సమస్యలకు పరిష్కార మార్గం చూపడానికి ప్రయత్నించే వారే సామాజిక దృష్టి కలిగిన వారిగా పరిగణించవచ్చు.

**4. ఆధార గ్రంథాలు:**

1. తెలుగు నవలా సాహిత్యంలో మనో విశ్లేషణ- కోడూరి శ్రీరామ మూర్తి
2. తెలుగులో కవితోద్యమాలు- సంపాదకులు- ఆచార్య కె.యాదగిరి
3. తెలుగులో ప్రక్రియా వైవిధ్యం- డాక్టర్ జొ.వెం. సత్యవాణి
4. తెలుగు పరిశోధన వ్యాసమంజరి- సంపాదకులు : ఆచార్య వెలుదండనిత్యానందరావు
5. తెలుగు సాహిత్య సమీక్ష- ఆచార్య జి. నాగయ్య.